## 1969 ఉద్యమానికి కారణాలు

### ఎ) 1956 నుంచి 1969 మధ్య తెలంగాణ పరిరక్షణల ఉల్లంఘనలు:

- ఈ ఉల్లంఘనల గురించి సమగ్ర సమాచారాన్ని ముందు ఆర్టికల్ 1956-69 మధ్య తెలంగాణ పరిరక్షణల ఉల్లంఘనలు. లో ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గమనించగలరు.

### బి) తెలంగాణపై ఆంధ్రవారి పెత్తనం:

- • తెలంగాణా వారికి భాష ముతక భాష అని, వీరి యాస బాగుండదని ఆంధ్రవారు విమర్శించేవారు.
- తెలంగాణ వారు అనాగరీకులు అని, సోమరిపోతులు అని హేళన చేసేవారు.
- ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు చనిపోతే ప్రభుత్వలాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.
- కాని విశాలాంధ్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బూర్గుల రామకృష్ణారావు చనిపోతే ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించలేదు.
- ఇటువంటి వివక్షత మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఉన్నపుడు సాధారణ ప్రజల విషయంలో ఎంత పెద్ద మొత్తంలో ఉంటుందో ఊహించుకోవచ్చు.
- కరీంనగర్ ప్రాంతానికి చెందిన 'కన్నంవార్' మహారాష్ట్రలో సెటిల్ అయిన తెలంగాణ వ్యక్తి
- ఇతను ప్రత్యేక విదర్భ రాష్ట్రం కోరుతున్న నాగ్ పూర్ ప్రాంతానికి చెందినవాడు.
- అటువంటి వ్యక్తి మహారాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయినపుడు తెలంగాణ వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 15 సం||ల వరకు ముఖ్యమంత్రి కాలేదు.
- అంటే ఆంధ్రవారి పెత్తనం, వివక్ష ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు.
- రాష్ట్రం ఏర్పడిన 15 సం||ల తర్వాత 1971లో ముఖ్యమంత్రి అయిన పి.వి.నరసింహారావు కేవలం 18 నెలల 23 రోజులు మాత్రమే ఆ పదవిలో ఉండగలిగాడు.
- తర్వాత కాలంలో ఇదే పి.వి.నరసింహారావు 'మైనార్టి' ప్రభుత్వం ఉన్నప్పటికి 5సం||లు ప్రధానిగా ఉండగలిగాడు.
- అంటే ఆంధ్రవారి వివక్ష ఏ స్థాయిలో ఉందో మనం గ్రహించవచ్చు.
- ఆంధ్ర నుండి వలస వచ్చిన జలగం వెంగళరావు మాత్రం 5 సం||లు పదవిలో కొనసాగడానికి వారికి అభ్యంతరం లేదు.

### (సి) విద్యార్థుల విజయం :

- మొదటి నుండి కూడా తెలంగాణలో పాఠశాల, కళాశాల, విద్యార్థి సంఘాలు బలమైన నిర్మాణం కలిగి ఉండేవి.
- 1952 నాన్ ముల్కి ఉద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారు.
- 1967లో ప్రభుత్వం కాలేజి ఫీజులను పెద్ద మొత్తంలో పెంచింది.
- ఈ పెంపునకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించి విజయం సాధించారు.
- 1967లో ఓ.యు వైస్ ఛాన్స్ లర్ డి.ఎస్. రెడ్డి, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మనందరెడ్డికి మధ్య వైరం ఏర్పడింది.
- దాంతో ముఖ్యమంత్రి వైస్ చాన్స్ లర్ పదవి కాలాన్ని 5 సం||ల నుండి 3 సం||లకు తగ్గిస్తూ ఒక కొత్త చట్టం తెచ్చారు.
- దీనికి వ్యతిరేకంగా ఉస్మానియా విద్యార్థులు 'జైపాల్ రెడ్డి' నాయకత్వంలో ఉద్యమించారు.
- డి.ఎస్.రెడ్డి కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోని పదవిలో కొనసాగాడు.
- ఈ విధంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మొదటి దెబ్బతగిలి విద్యార్థులు విజయం సాధించారు.
- ఈ విజయ ఉత్సాహం తెలంగాణ విద్యార్థులు 1969 ఉద్యమంలో పాల్గొనుటకు దారితీసింది.

### డి) చెన్నారెడ్డి ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు

- 1967 శాసనసభ ఎన్నికలలో మర్రి చెన్నారెడ్డి వందేమాతరం రామాచంద్రారావుపై గెలిచాడు.
- మర్రిచెన్నారెడ్డి ఎన్నికలలో అక్రమాలకు పాల్పడ్డాడని వందేమాతరం రామచంద్రారావు హైకోర్టులో కేసు వేశాడు .
- 1968 ఏప్రిల్ 26న హైకోర్టు చెన్నారెడ్డికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది
- ఆ తీర్పులో చెన్నారెడ్డి 6 సం||ల వరకు ఎన్నికలలో పోటీ చేయరాదని ఆదేశించింది.
- చెన్నారెడ్డి హైకోర్టులో 'స్టే'కు ప్రయత్నించగా హైకోర్టు ఇతని పిటిషన్‌ను తిరస్కరించింది.
- దాంతో చెన్నారెడ్డి సుప్రింకోర్టు మెట్లు ఎక్కగా సుప్రీంకోర్టు కూడా ఇతనికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది.
- దీంతో చెన్నారెడ్డి రాజకీయ నిరుద్యోగిగా మారిపోయాడు.
- అటువంటి సమయంలో ప్రారంభ దశలో ఉన్న 1969 ఉద్యమం ఇతనికి ఒక మంచి అవకాశంగా కనబడింది.

## 1969 ఉద్యమ ప్రారంభం

### (ఎ) కొత్తగూడెం థర్మల్ స్టేషన్లో అన్యాయాలు: -

- 1961లో పాల్వంచలో థర్మల్ పవర్ స్టేషన్ స్థాపించబడింది.

- పాల్వంచలోని పవర్ స్టేషన్ తెలంగాణ రిజర్వ్ నిధులతో నిర్మించబడినది కనుక దీనిలోని ఉద్యోగాలలో మిగతా ప్రాంతాల వారికి అవకాశం లేదు.
- 1968 జూలై 30న పాల్వంచ ఎన్.జి.ఓ.ల సమావేశం కె.టి.పి.ఎస్ క్లబ్ లో రామసుధాకర రాజు అధ్యక్షతన జరిగింది.
- 1968లో తెలంగాణ హక్కుల రక్షణ ఉద్యమం ప్రారంభమై 1968 జూలై 10న తెలంగాణ రక్షణల దినంను పాటించడం జరిగింది.
- ఇటువంటి సమయంలోనే హైదరాబాద్ లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో కార్మిక నాయకుడు మహదేవ్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోరికలను తీర్చకపోయినట్లయితే సమైఖ్య రాష్ట్ర నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోవలసి వస్తుందని ప్రకటించాడు

### తెలంగాణ ప్రాంతీయ సమితి:

- 1968లో కొలిశెట్టి రామదాసు ఖమ్మం జిల్లాలోని ఇల్లెందులో తెలంగాణ ప్రాంతీయ సమితిని ఏర్పాటు చేశాడు.

### కొత్తగూడెం నిరసన:

- అర్హులైన తెలంగాణ స్థానికులు లభించని యెడల ఆ ఖాళీలను అలాగే ఉంచాలని 1968 ఏప్రిల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.
- అంతేకాకుండా ముల్కీల స్థానంలో షరతులతో నియమించబడిన నాన్ ముల్కీలను మూడు నెలలలో తొలగించి ఆ స్థానాలలో అర్హులైన ముల్కీలను నియమించాలని ప్రభుత్వం ఆదేశించింది.
- ఈ ప్రభుత్వ ఆదేశాలను కొత్తగూడెం విద్యుత్ కేంద్రంలో కూడా అమలు చేసి నాన్ ముల్కీలను ఉద్యోగాల నుండి తొలగించారు.
- ఈ విధంగా తొలగించబడిన నాన్ ముల్కీ ఉద్యోగులు హైకోర్టులో కేసు వేశారు.
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు అటానమస్ బాడీ అయినందున ఈ సంస్థ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ పరిధిలోకి రాదని 1969 జనవరి 3న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుప్పుస్వామి తీర్పు ఇచ్చారు.
- పాల్వంచలోని థర్మల్ పవర్ స్టేషన్లో 1969 జనవరి 5న మొట్టమొదటిసారి నిరసన మొదలైంది.
- కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలోని నాన్ ముల్కీ ఉద్యోగులను జనవరి 10 లోగా తొలగించాలని ఉద్యమించారు.
- నానముల్కీలకు వ్యతిరేకంగా జనవరి 10 నుండి నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించారు.
- దీనిలో భాగంగా రోజువారి వేతనంకల కార్మికుల నాయకుడు 'కృష్ణ' జనవరి 10న నిరాహార దీక్ష ప్రారంభించాడు.

### (బి) రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్ష:

- కొలిశెట్టి రామదాసు మరియు సుధాకర్ రాజుల ప్రోత్సాహంతో బి.ఎ. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రవీంద్రనాథ్ నిరాహారదీక్షకు సిద్ధమయ్యాడు.
- 1969 జనవరి 8 న ఖమ్మం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద రవీంద్రనాథ్ నిరాహారదీక్ష ప్రారంభించాడు.
- రవీంద్రనాథ్ తో పాటు నిరాహార దీక్షలో మొదటి రోజు పాల్గొన్న ఖమ్మం మునిసిపాలిటి ఉపాధ్యక్షుడు - కవి రాజమూర్తి.
- రవీంద్రనాథ్ దీక్షకు మద్దతు తెలిపి సత్యాగ్రహంలో పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యుడు - పురుషోత్తమరావు.
- రవీంద్రనాథ్ దీక్షకు మద్దతుగా మరియు తెలంగాణ రక్షణలు అమలు జరుపాలని కోరుతూ గోగినేని సత్యనారాయణ అనే శాసనసభ్యుడు జనవరి 12 నుండి మూడు రోజుల నిరసన దీక్షను ఇల్లెందుల లోని తన నివాసంలో ప్రారంభించాడు.
- 1969 జనవరి 22 సాయంత్రం జలగం వెంగళరావు యొక్క ఒత్తిడి వలన 15 రోజులుగా నిరాహారదీక కొనసాగిస్తున్న రవీంద్రనాథ్ నిరాహారదీక్ష విరమించాడు.
- ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం వ్యవస్థాపక సభ్యుడు బి.కిషన్ ఇచ్చిన పండ్లరసాన్ని తీసుకొని రవీంద్రనాథ్ దీక్ష విరమించాడు.
- దీంతో తెలంగాణ రక్షణల అమలు కోసం ఉద్యమం చేస్తున్న తెలంగాణ విద్యార్థుల ఉద్యమం చల్లారిపోయింది.